ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నమోడీ..కూనంనేని 2లో



keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం, 14 నవంబర్ 2022 పేజీలు : 08

# రైతు క్షేమంగా ఉండాలి

## నష్టాలొస్తున్నా రైతుల కోసమే ఫ్యాక్టరీ పనిచేస్తోంది..ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నేను రైతు బిడ్డను.. రైతు కష్టాలు, కన్నీళ్లు నాకు బాగా తెలుసు... అందుకే ఎప్పుడూ రైతు బాగుండాలని కోరుకుంటా... వేడుకుంటా.. మన షుగర్ ఫ్యాక్టరీ బాగుంటే మనమంతా ఆనందంగా.. సంతోషంగా ఉంటామని మధుకాన్ షుగర్స్ వ్యవస్థాపకులు, టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేలకొండ పల్లి మండలంలోని రాజేశ్వర పురం మదుకాన్ షుగర్స్ ఫ్యాక్టరీలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెరకు గానుగ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన రైతులను ద్దేశించి మాట్లాడారు. ఫ్యాక్టరీ రైతులదని, ఫ్యాక్టరీ వారి గుండెల్లో ఉందని అన్నారు. తానెప్పుడూ రైతు పక్షంగానే ఉంటానని అన్నారు. అందుకు కారణం రైతు కుటుంబంలో పుట్టడమేనని తెలిపారు. కేవలం రైతుల మీద ఉన్న అభిమానం, ప్రేమ వల్లనే నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీ ని తీసుకొని నడుపుతున్నారని చెప్పారు. ఫ్యాక్టరీని తీసుకొని 21 ఏళ్ళయిందని, అందులో కేవలం 3 ఏళ్ళు మాత్రమే లాభాలు వచ్చాయని, 17 ఏళ్లు నష్టాలున్నాయన్నారు. అయినా రైతును ఆదుకోవాలని ఫ్యాక్టరీని ముందుకు నడిపిస్తున్నారని నామ చెప్పారు. రైతులు సంతోషంగా ఉండాలని భావించే వ్యక్తినని అన్నారు. నన్ను గెలిపించి, ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపిస్తే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకున్నాని గుర్తు చేసి,ఆనాడు కేంద్ర ప్రభుత్వం పై వేలాది మంది రైతులు చేసిన ఆందోళన గురించి ఉదహరించారు. పార్లమెంట్ లో ఫ్యాక్టరీ యాజమాన్యాల కు అనుకూలంగా, రైతులకు వ్యతిరేకంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో బిల్లు పెట్టిందని, నేను రైతు బిడ్డ పక్షంగా ఉండి, దానిని తీవ్రంగా ఖండించి, బిల్లులోని కొన్ని క్లాజులను మార్చేంత వరకు కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకు న్నానని గుర్తు చేశారు. నేనెప్పుడూ రైతు పక్షమేనన్నారు. రైతులు కూడా ఫ్యాక్టరీ పై ఈగ వాలకుండా చూస్తున్నారని అన్నారు. మీకు నేను చెప్పేది ఒక్కటే ఫ్యాక్టరీ ని రక్షించుకోండి.. అది మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడు తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఫ్యాక్టరీ అభివృద్ధిలో భాగస్వా ములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు, నామ కృష్ణయ్య, నామ సోదరి కమ్మ ధనమ్మ, జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ, స్థానిక రైతులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సంస్థ సిబ్బంది, తదితరులు సంస్థ ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.





# గుత్తారవిపై

# కేసు నమోదు చెయ్యాలి..సీపీఐ(ఎం)




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చింతల రమేష్ పై దాడికి పాల్పడిన రఘునాదపాలెం మండల వైస్ యం.పి.పి గుత్తా రవి పై తక్షణమే కేసు నమోదు చేసి,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ డిమాండ్ చేశాడు. స్థానిక సీపీఎం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం విద్యార్థుల, యువకుల,ప్రజా సమస్యలపై పోరాడుతున్న చింతల రమేష్ పై ఇలా వ్యక్తిగత కక్ష్య పెట్టుకొని చెప్పుతో దాడి చేయడని వారు ఖండించారు. చిమ్మపుడి గ్రామంలో రైతు వేదికకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని అఖిలపక్ష నాయకులతో కలిసి వెళ్లి సందర్శించడం నేరమా అన్ని వారన్నారు. దాడిని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజాసామికవాదులు ప్రజాతంత్ర వాదులు దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు. ఘటన జరిగిన వెంటనే రమేష్ రఘునాదపాలెం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడన్నారు. ఆరు రోజులు గడుస్తున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం వారు తప్పు పట్టారు. తక్షణమే కేసు నమోదు చేయకపోతే దశలవారీగా ఆందోళనకు దిగుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, రఘునాదపాలెం మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి, సీపీఎం నాయకుడు చింతల రమేష్ పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్రను కలిసిన

# చాంబర్ కార్యవర్గం

**ఖమ్మం, కెరటం న్యూస్**



ఇటీవల నూతనంగా ఎన్నికైన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిసింది. చాంబర్ అభివృద్ధికి సహకరించాలని నూతన పాలక వర్గం కోరింది. ఈ మేరకు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఆదివారం రవిచంద్ర ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు. వారిని శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపించి అభినందించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు తన సహాయ సహకారాలు, ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమ నరేష్, సహాయ కార్యదర్శి మన్యం కృష్ణయ్య, కోశాధికారి తల్లాడ రమేష్, కార్యవర్గ సభ్యుల వేణుగోపాల్, విడాల శీను, పాయల నాగేశ్వరావు, శేషగిరిరావు, మిర్చి శాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావు. దిగుమతి శాఖ కార్యదర్శి ముత్యం ఉప్పల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ద్వజం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశప్రధానిగా బాధ్యతలు స్వీకరించి పార్లమెంట్ భవనానికి ప్రణమిల్లిన మోడీ ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. హిట్లర్ను మించిన పాసిస్టుగా, నియంతంగా మోడీ వ్యహరిస్తున్నాడని ఆయన తెలిపారు. ఆదివారం ఖమ్మం సి.పి.ఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్భవన్లో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మోడీ రాక సందర్భంగా రాష్ట్ర వ్యాపితంగా 7వేలమంది సి.పి.ఐ కార్యకర్తలను అరెస్టు చేశారని గతంలో రాజులను ప్రశ్నిస్తే జైళ్ళకు పంపినట్లు మోడీ ప్రశ్నించే వారినందరినీ అరెస్టులు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యస్ఫూర్తి కొరవడిందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమై ఉత్పత్తిని కొనసాగిస్తున్న ఎరువుల కర్మాగారాన్ని ఇప్పుడు జాతికి అంకితం చేయాల్సిన అవసరం ఏముందని, జాతికి అంకితం చేసిన సందర్భంలోనైనా ఎరువుల కర్మాగారాన్ని ప్రైవేటు కట్టబెట్టబోమని హామీ అయినా ఇస్తారని సి.పి.ఐగా ప్రశ్నించామన్నారు. ప్రధానిగా తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కు ఉండవచ్చు కాని నైతికంగా ఆ హక్కును మోడీకోల్పోయారన్నారు. భారతదేశంలోని అన్ని రంగాలకు చెందిన జాతీయ స్థాయి సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ పేరుతో అంభానీ, ఆదానీలకు కట్టబెడుతున్నారని ఈ క్రమంలోనే సింగరేణి, బ్యాంకులు, ఎల్.ఐ.సి. రైల్వేలు,



పౌరవిమానయానం, ఉక్కు కర్మాగారాలు సహా అన్నిటినీ విక్రయిస్తుంటే ఎరువుల కర్మాగారాన్ని కూడా విక్రయించేందుకే జాతీయం చేస్తున్నారని ప్రశ్నించడం తప్పా అన్నారు. ఇటీవల పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా శ్రీ సీతారామన్ మనిటైజేషన్ పైపులైన్ పేరుతో 6 లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాధించాలని ప్రతిపాదన చేశారని సాంబశివరావు తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో మోడీని ఎందుకు ప్రశ్నించకూడదో బీజేపీ, దానిని సమర్ధిస్తున్నవారు చెప్పారని కూనంనేని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో దేశం అదోగతి పాలవుతుందని, ఆకలిలో 107 శాతానికి సంపద కేంద్రీకరణలో 99 శాతం ఉండగా ఇక ద్రవ్యోబల్బనం గణనీయంగా పెరిగిపోతుందన్నారు. నోట్ల రద్దు ఆర్థికంగా దేశాన్ని దెబ్బతీసిందని ఇప్పుడు ప్రధాని ఏమి సమాధానం చెబుతారని కూనంనేని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూలదోయడానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని ఇప్పటికే 8. రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చివేశారని ఈ ఘనత ప్రధాని మొడికే దక్కిందన్నారు. దేశంలో శ్రీలంక దేశ పరిస్థితులే కనిపిస్తున్నాయని పెద్ద దేశం కావడంతో ప్రజల మనోభావాలు బహిర్గతం కావడానికి సమయం పడుతుందన్నారు. సింగరేణిలో ప్రైవేట్ ఉత్పత్తిని అడ్డుకుంటాము సింగరేణికి సంబంధించి ప్రధానిమోడీ మాటల గారడీ చేస్తున్నారని అబద్దాలతో ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని సాంబశివరావు తెలిపారు. కోయగూడెం ఓ.సి.ని విజయసాయిరెడ్డి అల్లుడికి చెందిన అరవిందో కంపెనీకి కట్టబెట్టారని, శ్రావణపల్లి కె.కె.-6, ఓ.సి.-3, మొదలైన బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు ప్రైవేట్ వ్యక్తులకు సింగిల్ టెండర్ ద్వారా కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని దీనిని సి.పి.ఐ, ఎ.ఐ.టి.యుసి ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. 2015 లో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన చట్టసవరణ కారణంగానే గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే అవకాశం ఏర్పడిందని దీనితో 88 బ్లాక్లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రకు మోడీసర్కార్ తెరలేపిందన్నారు. కోయగూడెం సహా ప్రైవేట్ సంస్థల బొగ్గు ఉత్పత్తిని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. బీజేపీ వ్యతిరేక పోరాటం మరింత ఉధృతం చేస్తామని, కమ్యూనిస్టులను విమర్శించే వారికి నైతికతలేదని సాంబశివరావు ఆరోపించారు. మతోన్మాద చర్యలకు పాల్పడేవారిని పేదలను విస్మరించి పాలన సాగించే వారిని తమ పోరాటాలతో నిలువరిస్తామని ఎన్నికలు, పొత్తులు, కేవలం తాత్కాలిక ఎత్తుగడలు మాత్రమేనన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్.కె. జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణ కుమార్ లు పాల్గొన్నారు.

# సేవలోనే ధన్యత దాగుంది..ఎంపీ నామ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజా సేవను మించినది మరొకటి లేదు... డబ్బు ముఖ్యం కాదు.. మనం చేసిన సేవలు, మంచి పనులే ప్రజల హృదయాల్లో గుర్తుండి పోతాయని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్. ఆర్. ఐ. పేరెంట్స్ కమిటీ పక్కా ప్రణాళికతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమైన సహకారం తన వైపు నుంచి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. తాను పల్లెటూరి నుంచి వచ్చిన రైతు బిడ్డను.. అక్కడి వారి కష్టాలన్నీ తెలుసన్నారు. కష్ట పడి పైకి వచ్చి, ఉన్నతలుగా ఎదగడం అభినందనీయమన్నారు. తాను సంపాదించిన దానిలో కొంత ప్రజా సేవకే ఖర్చు చేస్తున్నానని అన్నారు. జీవితంలో డబ్బు కంటే విలువైనది సేవా దృక్పథమని , మనం చేసిన సేవలే మానవ జన్మకు సార్థకమన్నారు. ఇటు ప్రజా నాయకునిగా, ట్రస్ట్ నుంచి, హైదరాబాద్ లోని బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి ట్రస్టీ సభ్యునిగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని, అందులోని తనకు తృప్తి ఉందని అన్నారు. సేవకు వెల కట్టలేమని నామ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎన్. ఆర్. ఐ. పేరెంట్స్ కమిటీ బాద్యులు స్వరూపారాణి, హిమబిందు, తదితరులు తో పాటు ఎన్. ఆర్. ఐ. ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ ను శాలువతో సన్మానించారు.



### సేవకు ప్రతి రూపం ఆర్య వైశ్యులు

మన దేశం వివిధ సంస్కృతి, సంప్రదాయాలకు ననిలయమని, అందులో భాగమే మన సమైక్యతకు వన సమారాధనలు అని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సేవకు పెట్టింది పేరు ఆర్య వైశ్యులన్నారు. ఏ సేవ చేయాలన్నా వారికి వారే సాటన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన వందలాది మంది ఆర్య వైశ్యు లు , ప్రముఖులు చెరుకూరి కృష్ణమూర్తి, ఎం. వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### దైవత్వానికి నిదర్శనం బ్రాహ్మణులు

అలాగే బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో కూడా ఎంపీ నామ పాల్గొన్నారు. దైవత్వానికి నిదర్శనమే బ్రాహ్మణులు అన్నారు వారు లేనిదే ఏ కార్యక్రమం ముందుకు సాగదన్నారు. ఈ కార్యక్రమంలోరైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సంఘం బాద్యులు, బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..




### నామ పరామర్శలు

ఎంపీ నామ ఈ సందర్భంగా కూసుమంచి మండలం మల్లేపల్లిలో జరిగిన తాళ్లూరి భాగ్యమ్మ సంస్మరణ సభలో పాల్గొని, నివాళులు అర్పించారు. సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన నున్నా వెంకటయ్య ఇంటికి వెళ్లి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం సక్సెస్

## 286 మంది షుగర్ పేషెంట్లకు ఉచిత ఓపీ సేవలు..డా.కావ్య

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ప్రపంచ డయాబెటిస్ డే ను పురస్కరించుకొని ఖమ్మంలోని కావ్య హాస్పిటల్లో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందనీ, ఈ క్యాంపు విజయవంతంగా ముగిసిందని కావ్య హాస్పిటల్ సీఈవో డాక్టర్ కావ్యచంద్ యాలముడి అన్నారు.. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని డాక్టర్ కావ్య హాస్పిటల్లో జరిగిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఉద్దేశించి డాక్టర్ కావ్యచంద్ మాట్లాడారు.. షుగర్ డయాబెటిస్ ఎండో క్రినాలజీ పలు విభాగాలు చెందిన బాధితులు తమ ఆసుపత్రికి వచ్చారని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూర్యాపేట నల్గొండ మహబూబాబాద్ వరంగల్ జిల్లాలతో పాటు ఏపీ రాష్ట్రంలోని నందిగామ జగ్గయ్యపేట ప్రాంతాల నుంచి కూడా షుగర్ వ్యాధిగ్రస్తులు హాజరయ్యారని వారందరికీ ఉచిత ఓపి సేవలతోపాటు టెస్టులలో రాయితీ కల్పించడం జరిగింది అన్నారు 286 మంది ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు.. తమ హాస్పిటల్ ప్రారంభించి 9 నెలలు కాలం అయిందని నిరుపేద రోగులకు రాయితీ రూపంలో వైద్య సేవలు సామాజిక సేవ దృక్పథంతో ముందుకు సాగుతున్నామన్నారు.. డయాబెటిక్ డే సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం జరిగిందని వీటితోపాటు అకేషన్లను బట్టి ఉచిత ఓపి సేవలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు..విలేకరుల సమావేశంలో డాక్టర్ కావ్యచంద్ యాలముడి పేరెంట్స్ కావ్య హాస్పిటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ప్రసూన యాలముడీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కావ్య మాట్లాడుతూ షుగర్ పేషెంట్లు తమ ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. పదే పదే ఇన్సులిన్ తీసుకోవడం సరికాదనీ, ఇన్సులిన్‌ను అధిక మోతాదులో తీసుకుంటే కండరాలు సహజ శక్తిని కోల్పోతాయని అన్నారు. అంతేకాకుండా సడెన్‌గా షుగర్ లెవెల్స్ పెరగడం, లేదా అతి తక్కువకు పడిపోవడం లాంటి ప్రమాదం పొంచి ఉందన్నారు.





# ఎన్ఈపీతో విద్యారంగంలో అసమానతలు



**ఖమ్మం, కెరటం న్యూస్**

నయాబజార్ కాలేజీలో నూతన విద్యా విధానంపై సెమినార్ నిర్వహించడం జరిగింది.. ఈ సెమినార్ లో ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా నాయకులు బండారు రమేష్ ఈ సెమినార్ ఉద్దేశించి మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :– దేశంలో విద్యా వ్యాపారీకరణ, కార్పోరేటీకరణ, విద్యారంగంలో కషాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.. దేశ విద్యారంగంలో ఎన్ఈపీ పేరుతో అసమానతలు పెంచి, విభజన చేసే విధానాలను బిజెపి తీసుకుని వస్తుంది.. ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించి కార్పోరేట్ శక్తులకు విద్యారంగాన్ని ధరాదత్తం చేస్తుంది.. అలాగే దేశంలో గత 8 యేండ్లలో బిజెపి ప్రభుత్వం విద్య,ఉపాధి రంగాలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు... యూనివర్శిటీలను నిర్లక్ష్యం చేస్తూ నిధులు ఇవ్వకుండా భారీగా ఫీజులు పెంచి విద్యకు పేద ప్రజలను దూరం చేసే విధానాలు చేపడుతుందని ఆయన అన్నారు.. నూతన విద్యావిధానం పేరుతో ఆరెస్సెస్ భావాజాలన్ని విద్యలో ప్రవేశపెట్టి సిలబస్ మార్చివేసి, చరిత్రను వక్రీకరిస్తుందని అన్నారు. దేశంలో ఉన్న ఉన్నత స్థాయి విద్యాసంస్థలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయకుండా ఉన్నత విద్యలో అణాగారిన వర్గాలకు ఈ విద్యాసంస్థలలో స్థానం లేకుండా చేస్తున్నారు. ఆరెస్సెస్ చెందిన వ్యక్తులను యూజీసీ చైర్మన్ గా నియమించి యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతవరణాని లేకుండా చేస్తుందని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రనపు మధు, జిల్లా సహాయ కార్యదర్శి పునుగుల సుధాకర్, ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్, గణేష్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలపై 17న చలో కలెక్టరేట్

**ఖమ్మం, కెరటం న్యూస్**




దళిత బంధు, ఉచిత విద్యుత్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని, దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17న జరిగే ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎస్.కె. సైదులు అధ్యక్షతన గుమస్తాల సంఘం భవనంలో దళితుల విస్తృత జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా మనోహర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన దళిత బంధు పథకాన్ని ప్రతి దళిత కుటుంబానికి అందేలా చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయకుండా తక్షణమే కొత్త యాక్షన్ ప్లాన్ తీసుకొచ్చి ఎలాంటి కొర్రీలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, 342 జీఓ ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి 101 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. దళిత బంధు అమలుకై ఈ నెల 17న జరిగే ఛలో కలెక్టరేట్ ను దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ త్రీ టౌన్ అధ్యక్షులు మాగి భద్రయ్య, నాయకులు జంగం నగేష్, కాంపాటి రామస్వామి, పోతురాజు జార్జి, హిమాం తదితరులు పాల్గొన్నారు.

## పే బ్యాక్ టు సొసైటీ- ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో

# జడ్జికి సత్కారం

**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**


ఖమ్మం నగరంలోని కరుణగిరి టి.ఎన్.జి.ఓస్ కాలని వద్ద బ్రదర్ అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన ఆహ్వానానికి విచ్చేసిన ఖమ్మం జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావుని పే బ్యాక్ టు ది సొసైటీ ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పేదల విద్యాభివృది, వైద్య సేవలు, సామాజిక మార్పు కోసం పనిచేయుచున్న" పే బ్యాక్ టు ది సొసైటీ – ప్రమోటింగ్ ఎడ్యుకేషన్" సామాజిక మార్పుకు చేస్తున్న కృషిని మరియు సొసైటీ సభ్యులు చేస్తున్న హెల్పింగ్ హాండ్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్ విజయకుమార్, జిల్లా అడ్వకేట్ కందుల అప్పారావు, రమాకాంత్, వినోద్ తదితర సొసైటీ సభ్యులు మెడిసినల్ ప్లాంట్ బొకే తో స్వాగతం పలికి జిల్లా జడ్జి వి.శ్రీనివాస్ ని సన్మానించడం జరిగింది.



# కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ



**చింతకాని, కెరటం న్యూస్**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను హరిస్తుందని సిఐటియు జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, శీలం నరసింహారావు విమర్శించారు. చింతకాని మండల కేంద్రంలో షేక్ ఇమామ్ కొప్పెర కమల అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల మహాసభలో వారు మాట్లా డుతూ రోజు వారి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, ఆశా కార్య కర్తలకు సామాజిక, ఉద్యోగ భద్రత కల్పించడంలో మోడీ సర్ తీవ్రంగా విఫలమైందన్నారు. అస్తవ్యస్త పాలన కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయం చేస్తున్నాయని బ్రిటిష్ తరహాలో విభజించు పాలించు విధానాన్ని అవలం బిస్తున్నా యన్నారు. కార్మికులకు నష్టదాయకమైన కార్మిక చట్టాల క్రోడీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశా కార్యకర్తలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ గా గడ్డం రమణారావు తో పాటు 12 మంది కమిటీతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీల, చుక్కమ్మ, లక్ష్మీ, వీరభద్రం, నరసింహారావు పాల్గొన్నారు.

చదవండి, చదివించండి కెరటం న్యూస్